www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 29 డిసెంబర్ 2024

5

వైఎస్‌ఆర్

డిడిని సస్పెండ్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- కడప అర్బన్ : రిమ్స్‌లో కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఎ1 సబ్ కాంట్రాక్టర్ బాలనారాయణండ్డి కి సఫోర్ట్ చేస్తున్న డిడి శ్రీనివాసరావును తక్షణం సస్పెండ్ చేసి, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.చంద్రారెడ్డి, వెంకట సుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జీవో నంబర్ 549 ప్రకారం రూ. 16వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.12వేలు మించి ఎవరికి ఇవ్వడం లేదని తెలిపారు. 1952 పిఎఫ్ చట్టప్రకారం యాజమాన్యం, వర్కర్ చెల్లించాల్సి ఉండగా, మొత్తం 25శాతం వర్కర్ల ద్వారానే వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. 1948 ప్రకారం మొత్తం వర్కర్ ద్వారానే ఇఎస్ఐ వసూలు చేయడం సరికాదని పేర్కొన్నారు. వర్కర్ల శ్రమను దోచుకుంటున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, సబ్ కాంట్రాక్టర్ నారాయణరెడ్డిని కాపాడుతున్న డిడి శ్రీనివాసరావును తక్షణమే సస్పెండ్ చేయాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.

విషాదం

నాగేంద్ర, భార్గవ్, గాయత్రి, వాణి, (ఫైల్‌ఫొటో)

పొలంలో విగత జీవులుగా పడివున్న రైతు కుటుంబం

ఆ రైతుకు వచ్చిన కష్టం పగవాడికి కూడా రావొద్దు. ఎంతో శ్రమించి పంటను పండించుకున్నప్పటికీ ఆ రైతుకు కష్టాలే మిగిలాయి. తన వద్ద ఉన్న ఎకరన్నర పొలంతో వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో వేరే వారి పంటను కౌలుకు తీసుకున్నాడు. ఎంతో కష్టపడి పంటను సాగు చేశాడు. తన శక్తికి మించి అప్పులు చేసిన మరి పంట సాగు చేశాడు. చివరకు ఆ రైతుకు అప్పులే మిగిలాయి తప్ప పంట చేతికి రాని పరిస్థితి. ఏం చేయాలో తెలియక ఓ కఠిన నిర్ణయానికి వచ్చాడు ఆ రైతు. తాను లేకపోతే తన కుటుంబం కూడా ఆగమవతదని భావించాడో ఏమో కుటుంబంతో సహా ఆ రైతు చేసిన పని తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కడప జిల్లాలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది.

- అప్పులబాధ తాళలేక రైతు కుటుంబం ఆత్మహత్య
- దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కలెక్టర్

మృతుల బంధువులతో మాట్లాడుతున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

ప్రజాశక్తి-సింహాద్రిపురం/పులివెందుల టౌన్

సింహాద్రిపురంలో విషాదం చోటు చేసుకుంది. సింహాద్రిపురం మండలం దుద్దేకుంట గ్రామంలో నాగేంద్ర అనే రైతు కుటుంబం అప్పులబాధతో శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. అప్పుల బాధ తాళలేక అన్నదాత కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. గ్రామానికి చెందిన నాగేంద్రకు సొంతంగా ఒకటిన్నర భూమి ఉంది. సొంత భూమితో పాటు 15 ఎకరాలు వేరే వారి భూములను కౌలుకు తీసుకున్నాడు నాగేంద్ర. పొలాన్ని సాగు చేసేందుకు మితిమీరి అప్పు కూడా చేశాడు. అప్పులు చేసి సాగు చేసిన పంటలో భారీ నష్టం రావడంతో రైతు కృంగిపోయాడు. ఏం చేయాలో తెలియని స్థితిలో ఉండిపోయాడు. మరోవైపు అప్పు తీర్చే మార్గం లేక.. అప్పులు కట్టాలని ఒత్తిడి ఎక్కువవడంతో మానసికంగా నలిగిపోయాడు. చివరకు తనకు చావే శరణ్యం అని భావించాడు ఆ రైతు. తాను చనిపోతే తన కుటుంబం ఇబ్బందులు పడుతుందని భావించిన కొమ్మెర నాగేంద్ర(40) భార్య వాణి(38) కుమారుడు భార్గవ్(13) కుమార్తె గాయత్రి(12) తనతో పాటే తీసుకెళ్లాలని నిర్ణయించాడు. ఈ విషయాన్ని భార్యకు చెప్పగా ఆమె కూడా ఎంతో మనోవేదనకు గురైంది. చివరకు ఆత్మహత్య చేసుకోవాలనే ఆ దంపతులు నిర్ణయించుకున్నారు. నాగేంద్ర, వాణి దంపతులతో వారి ఇద్దరు పిల్లలకు కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ముందుగా పిల్లలకు ఉరివేసిన తరువాత దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. పంట చేను గేటుకు ఉరి వేసుకుని అన్నదాత కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. నాగేంద్ర కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలకు శనివారం సాయంత్రం వారి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

అప్పులు అధికం కావడంతోనే మృతి

అప్పులు అధికం కావడంతోనే తనతో పాటు కుటుంబ సభ్యులందరూ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. తనకు ఉన్న 1.42 ఎకరాల పొలంలో చీనీ సాగు చేస్తున్నారు. మరో 15 ఎకరాలు గుత్తకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో గుత్తకు తీసుకున్న పొలం నుంచి ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో పాటు పెట్టుబడి వ్యయం పెరిగి అప్పుల పాలయ్యారు. ఈ క్రమంలో దాదాపు రూ.20 లక్షల బయటి వ్యక్తుల నుంచి అప్పులు తీసుకున్నట్లు తెలిసింది. తనకు ఉన్న 1.42 ఎకరాల పొలాన్ని ప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తికి రూ.7 లక్షలు తీసుకొని రిజిస్టర్ చేసినట్లు తెలిసింది. బ్యాంకులో సైతం రుణం తీసుకున్నారు.

కుటుంబం మృతి చెందడం బాధాకరం : పవన్‌కల్యాణ్

నాగేంద్ర అనే రైతు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం దారుణమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆత్మహత్యకు గల కారణాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆత్మహత్యకు మ్యుటేషన్‌కు సంబంధించిన వ్యవహారమా, లేక అప్పులబాధ ఏమైనా ఉందా, లేక ఇతరుల ప్రమేయం ఏమైనా ఉన్నదా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి

దిద్దేకుంటలో రైతు కుటుంబం ఆత్మహత్యపై ఇన్‌ఛార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైతు కుటుంబం బలవన్మరణం బాధాకరమన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రైతు కుటుంబం ఆత్మహత్యపై కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సవిత హామీ ఇచ్చారు.

మృతుల కుటుంబ సభ్యులకు కలెక్టర్ పరామర్శ

నలుగురు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్య చేసుకున్న వారి మృతతదేహాలను పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంఘటన గల కారణాలను పులివెందుల డిఎస్‌పి మురళీనాయక్‌ను అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నష్టం రావడం, గత నాలుగు సంవత్సరాలుగా విపరీతంగా అప్పులు చేయడం వలన సంఘటన జరిగినట్లు తెలుస్తుందన్నారు. కారణం ఏదైనా ఒకే కుటుంబంలో నలుగురు కుటుంబ సభ్యులు బలవన్మరణం చెందడం చాలా బాధాకరమైన విషయమని పేర్కొన్నారు.

పులివెందుల ఆస్పత్రిలో మృతదేహాలను పరిశీలిస్తున్న కలెక్టర్

అధికారులకు అండగా ఉంటాం

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్
- రిమ్స్‌లో ఎంపిడిఒకు పరామర్శ

రిమ్స్‌లో ఎంపిడిఒ జవహర్‌బాబును పరామర్శిస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/గాలివీడు/రాయచోటి

కూటమి ప్రభుత్వంలో అధికారులపై దాడులు చేస్తే సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వైసిపి నాయకుడు సుదర్శన్‌రెడ్డి దాడిలో గాయపడి కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబును పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి శనివారం పరామర్శించారు. అనంతరం గాలివీడుకు వెళ్లి ఎంపిడిఒ కార్యాల యాన్ని పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ధైర్యం చెప్పారు. కడప, గాలివీడులో ఆయన మీడియాతో మాట్లాడుతూ చాలా కార్యక్రమాలను రద్దు చేసుకొని వచ్చాను. తలుపులు మూసి ఎంపిడిఒపై దాడి చేయడం దారుణ మన్నారు. ముఠాలతో భయపెడితే..మాది భయపడే ప్రభుత్వం కాదని తెలిపారు. మార్పు కోసమే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారని తెలిపారు. అభివృద్ధికి ఎవరు అడ్డుగోడలు కట్టినా బద్దలుగొట్టే శక్తి మాకుం దన్నారు. దాడి చేసినవారు ఎక్కడున్నా లాక్కొచ్చి జైల్లో పడేస్తామన్నారు. దాడికి పాల్పడిన సుదర్శన్‌రెడ్డి అనుచరులు అందరినీ జైలుకు పంపిస్తామని చెప్పారు. సోషల్ మీడియాలో పిచ్చికూతలు కూసినా తీవ్ర పరిణామాలు ఎదర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగిపై వైసిపి నేత దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రభుత్వం తమది కాదని హెచ్చరించారు. ఆధిపత్యం, అహంకారంతో జరిగే దాడులను అడ్డుకుంటామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కులాలకు సంబంధించిన అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేద న్నారు. ఎంపిడిఒపై దాడి హేయనీయమైన చర్య అని పేర్కొన్నారు. ఎంపిడిఒ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.. రిటైర్డ్ అయినా కూడా వదిలిపెట్టమని ఎంపిడిఒ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి ఘటనలను సహించేది లేదన్నారు. పోలీసులే కాదు జనం కూడా ఇలాంటి దాడులపై వాటిపై స్పందించాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇప్పటికే ఎస్‌పికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎంపిడిఒపై దాడి చేసిన ఒక న్యాయవాది అని, చట్టాలు తమకు తెలుసని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, చామకూరి శ్రీధర్, రైల్వేకోడూరు, కమలాపురం ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, కడప ఆర్‌డిఒ జాన్ ఇర్విన్, జిల్లా పరిషత్ సిఇఒ ఓబులమ్మ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు. రాయచోటిలోని స్టేట్‌గెస్ట్ హౌస్‌కు వచ్చిన పవన్ కల్యాణ్‌కు పలువురు ఘన స్వాగతం పలికారు. అధికారులతో పాటు టిడిపి రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి సుగువాసి ప్రసాద్ బాబు, టిడిపి యువ నాయకులు మండపల్లి లక్ష్మి ప్రసాద్‌రెడ్డి, పలువురు పవన్ కళ్యాణ్‌కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

ఎంపిడిఒను ఫోన్‌లో పరామర్శించిన హోంమంత్రి

వైసిపి నేతల దాడిలో గాయపడిన గాలివీడు ఎంపిడిఒ జవహర్ బాబుకు హోంమంత్రి వంగలపూడి అనిత ఫోన్ చేసి పరామర్శించారు. విధి నిర్వహణలోని అధికారిపై పిడిగుద్దులతో విరుచుకుపడిన ఘటనను కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం మారినా కడప జిల్లాలో నేటికీ అధికారులు, సామాన్యులపై దాడులు జరుగుతుండడం వైసిపి నాయకుల అహంకారానికి, ఆధిపత్య ధోరణికి నిదర్శనమన్నారు. ఎంపిడిఒ కార్యాల యంలోకి ప్రవేశించి, అధికారి గొంతుపైనే కాలేసి తొక్కి, నానా దుర్భాషలాడి పిడిగుద్దులతో విచక్షణరహితంగా దారుణంగా ప్రవర్తించిన వారందరినీ వదల మని పేర్కొన్నారు. ఎంపిడిఒకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, భద్రత ఏర్పాట్లు చేస్తామని ఫోన్‌లో మాట్లాడి భరోసానిచ్చారు. ఎస్‌పి విద్యా సాగర్ నాయుడికి హోంమంత్రి ఫోన్ చేసి ఎంపిడిఒపై దాడి ఘటనకు సంబం ధించిన తాజా వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిపై అవసరమైతే రౌడీషీట్ తెరవడానికీ వెనకాడబోమని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

దాడి చేసిన వారిపై హత్య కేసు నమోదు

ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడికి పాల్పడిన జల్లా సుదర్శన్‌రెడ్డిపై హత్యాయత్నం, ఎస్‌సి, ఎస్‌టి కేసును గాలివీడు పోలీసులు నమోదు చేశారు. ఎస్‌ఐ రామకృష్ణ మీడియాకు వెల్లడించిన మేరకు...సుదర్శన్‌రెడ్డి, గడ్డం చంద్ర ప్రకాష్‌రెడ్డి, జెసిపి రమణారెడ్డి, వెంకటరెడ్డి, భానుమూర్తిరెడ్డి, నూలివీడు రామానుజన్‌రెడ్డి, గరుగుపల్లి రామానుజన్‌రెడ్డి, తూముకుంట ఆంజనేయులురెడ్డి, తూముకుంట పాపిరెడ్డిగారిపల్లి చెందిన బయ్యారెడ్డి, తుమ్ముకుంట మరికుంటపల్లికి చెందినబయారెడ్డి, ధనుంజయరెడ్డి, రెడ్డిశేఖర్, సి.ప్రభాకర్, ధర్మారెడ్డిపై కేసు నమోదు చేశారు.

సింహాద్రిపురం : ఎంపిడిఒపై దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేస్తున్న కార్యదర్శులు

ఎంపిడిఒపై దాడి అమానుషం

సింహాద్రిపురం : అన్నమయ్య జిల్లాలోని గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడి చేయడం అమానుషమని స్థానిక ఎంపిడిఒ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఎంపిడిఒపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ సిబ్బందిపాల్గొన్నారు.

ముద్దనూరు : గాలివీడు ఎంపిడిఒపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ముకుందారెడ్డి అన్నారు. ఎంపిడిఒపై చోటు చేసుకున్న దాడికి నిరసనగా స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాలయం వద్ద శనివారం ముకుందారెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వీర భద్రుడు, పరిపాలనా అధికారి పరిపూర్ణ అరుంధతి, కార్యదర్శులు లక్ష్మి నరసింహులు, విజయ భారతి పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె: గాలివీడు ఎంపిడిఒపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ పి. కులాయి బాబు డిమాండ్ చేశారు. ఎంపిడిఒపై జరిగిన దాడికి నిరసనగా స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాలయం వద్ద శనివారంకార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి వెంకట సుబ్బారెడి, కార్యదర్శులు సునీల్ కుమార్, సంపత్ కుమార్, శాంతమ్మ, ప్రేమలత, బి. ఎల్.నారాయణ, ఎస్. గౌరి, శ్రీనివాసులు, నాగలక్ష్మి, ఎం శ్రీనివాసులు, సిద్దేశ్వర్, నాగేశ్వర్‌రెడ్డి, పావని, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలి

- యుటిఎఫ్ ప్రచార జాతాలో నాయకుల పిలుపు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కాకినాడలో నిర్వహించే స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాళెం మహేష్ బాబు కోరారు. శనివారం మహాసభలకు సంబంధించిన ప్రచార జాత కార్యక్రమం జమ్మలమడుగు నుంచి ప్రారంభమై ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్ మీదుగా కడపకు చేరుకుంది. కడపలో వై జంక్షన్ వద్ద ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. అక్కడి నుంచి బాలాజీ నగర్‌లోని యుటిఎఫ్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కార్యాలయంలో స్వర్ణోత్సవ జాత ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ దిక్సూచి యుటిఎఫ్ అని తెలిపారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను కాకినాడలో జనవరి 5,6,7, 8 తేదీలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని ఉపాధ్యాయులకు తెలియజేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జాతా చేపట్టామని చెప్పారు. యుటిఎఫ్ పోరాట ఫలితంగా అప్రెంటిస్ రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, రీ గ్రూపింగ్ స్కేల్ విధానం అమలు, స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్లు, బదిలీలలో కౌన్సిలింగ్ విధానం లాంటి అనేక సౌకర్యాలను ఉపాధ్యాయ లోకానికి సాధించిపెట్టిందన్నారు. పాలకులు ఎవరైనా, ప్రభుత్వాలు ఏవైనా ప్రభుత్వ విద్యా రంగం పట్ల వారి విధానాల్లో మార్పు లేదన్నారు. ప్రచార జాతాకు మద్దతుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రాహుల్, ఎల్ఐసి ఉద్యోగుల నాయకులు రఘునాథరెడ్డి, ఏపీజీబీ బ్యాంక్ ఉద్యోగుల నాయకులు జగదీశ్వర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు ఓబుల్ రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సహాధ్య క్షులు రవికుమార్, సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓబుల్ రెడ్డి, కృష్ణారెడ్డి, రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, నాయకులు గోపీనాథ్, కరిముల్లా, హిపాజతుల్లా, వీరనారాయణ అబ్దుల్ ఘని, శివశంకర్, సూర్య కుమార్, సుబ్బారావు, కేదార్నాథ్ పాల్గొన్నారు.

కడప ప్రచార జాతాలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

బద్వేలు : యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల జయప్రదం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాతా బద్వేలు చేరుకుంది. ఈ సందర్భంగా బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల వద్ద సమావేశంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి.శివ ప్రసాద్, కుర్రా చెన్నయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, డి.కృష్ణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, బి.మఠం మండల ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపీనాథ్, ఎస్. మస్తాన్ వలి, టి.పవన్ కుమార్, కొండయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.నాగేంద్రబాబు, కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె.ఆదిల్, షరీఫ్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు హరిబాబు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భావం జరిగి 50 వసంతాలు పూర్తి చేసుకుని జనవరి 5 నుండి 8 వరకు కాకినాడలో స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహించనున్న నేపథ్యంలో చేపట్టిన ప్రచార జాతా ప్రొద్దుటూరు అనిబిసెంట్ పాఠశాలకు చేరుకుంద.ఇ యుటిఎఫ్ నాయకులు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ అనంతరం జిల్లా కార్యదర్శి రవీంద్రుడు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.

ఎన్ని యుగాలైనా పోరాటం తప్పదు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - కడప అర్బన్

పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. శనివారం సిపిఐ శతజయంతి ఉత్సవాలను కడప నగరంలో నిర్వహించారు. ముందుగా నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి సాయిబాబా థియేటర్, ఎన్టీఆర్ మార్గ్, ఏడురోడ్ల వరకు పతాధిదళాలతో పెద్దఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏడురోడ్ల దగ్గర నిర్వహించిన బహిరంగ సభలో రామకృష్ణ ప్రసంగించారు. 1925, డిసెంబర్ 25న భారతదేశంలోని కాన్పూర్లో కమ్యునిస్టు పార్టీ పురుడుపోసుకుందన్నారు. ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్వారికి నిద్రలేని రాత్రులను చూపించిందన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ఎల్లవేళలా ప్రజా హక్కుల కోసం కమ్యునిస్టు పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. స్వాతంత్ర్య పోరాటం కోసం ఏ ఒక్క బిజెపి, ఆర్ఎస్ఎస్ నేత అయినా జైలుకెళ్లారా అని ప్రశ్నించారు. ప్రపంచ చరిత్ర కలిగిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటులో హోం మంత్రి అమిత్‌షా నోటికి వచ్చినట్లు దూషిస్తున్నా బిజెపి అతనికి వంత పలుకుతుందే తప్ప క్రమశిక్షణా చర్యలు తీసుకోలేదన్నారు. ఇదేనా ప్రపంచ గుర్తింపు కలిగిన నాయకునికి బిజెపి ఇచ్చే మర్యాద అని ప్రశ్నించారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామని వేదాలు వల్లించిన పార్టీకి ప్రస్తుతం చంద్రబాబు, నితీష్ మద్దతుతో ప్రభుత్వాన్ని నడిపే విపత్కర పరిస్థితుల్లో ఉందని తెలిపారు. ఎన్ని యుగాలైనా ప్రజల పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకటసుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రామయ్య, ఎల్.నాగసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, వీరశేఖర్, సుబ్బరాయుడు, చంద్రశేఖర్, సుబ్రమణ్యం, విజయలక్ష్మి, వేణుగోపాల్, కె.సి. బాదుల్లా, ఎన్. వెంకటశివ, శ్రీరాములు, గంగాపురేష్, ప్రజానాట్యమండలి నాయకులు కొత్తపట్నం రామకృష్ణ గురప్ప, శ్రీనివాసవర్మ, రమేష్ జిల్లా సమితి సభ్యులు మనోహర్రెడ్డి, మద్దిలేటి, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, మస్తాన్, బాల ఓబయ్య, శివరాం, శంకరానాయక్, శివశంకర్ పాల్గొన్నారు.

మహిళా కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విశాఖపట్నంలో నెహ్రూ యువ కేంద్ర నిర్వహిస్తున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమానికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి అధికారికంగా విద్యార్థుల ఎంపికకు సంబంధించిన పత్రాలను అందజేశారని చెప్పారు. విశాఖపట్నంలోని నెహ్రూ యువ కేంద్రం వారి ఆదేశాల మేరకు కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సి. పావని, కె.జాహ్నవి యోగివేమన యూనివర్సిటీ తరపున ఇంటర్ డిస్టిక్ యూత్ ఎక్స్ఛేంజి కార్యక్రమానికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లను అభినందించారు. ఎంపికైన వాలంటీర్లు జనవరి 2 నుంచి 6 వరకు విశాఖపట్నంలో జరిగే అంతర్ జిల్లాల యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమంలో సాంస్కృతిక, సమాజసేవ, నాయకత్వ లక్షణాలకు సంబంధించిన కార్యక్రమాలలో పాలుపంచుకుంటారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు సమాజ సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం కళాశాలకు గర్వకారణమని చెప్పారు. ఇలాంటి అవకాశాలను తమ కళాశాల విద్యార్థులకు కల్పించిన నెహ్రూ యువ కేంద్రం వారికి కృతజ్ఞతలు తెలిపారు. అభినందన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి.శచీదేవి ఐక్య కో- ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి, సి.వి.కృష్ణవేణి, వాలంటీర్లు సి.పావని, కె.జాహ్నవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి - కడప విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథాతథంగా పనిచేస్తాయని, విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చునని ఎస్ఇ ఎస్. రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

హేయం

ప్రజాదృష్టి

దేశానికి పట్టెడన్నం పెట్టేది రైతే. అటువంటి రైతు పురుగుల మందును పెరుగన్నంలా తీసుకుని విగతజీవిగా మారిపోతున్నాడు. దుర్భర దారిద్ర్య పరిస్థితులను రూపు మాపేదెన్నడో తెలియడం లేదు. ప్రతి ఏటా రైతు ఆత్మహత్యల సంఖ్య పెరుగుతున్నదే తప్పా తగ్గడం లేదు. దుర్విధానాలకు చెల్లు చీటీలు రాసే రోజుల కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ఏళ్లకు ఏళ్లు కరిగిపోతున్నాయో తప్పా, రైతు మేలిమి విధానాలకు మొగ్గతొడగడం లేదు. కడప జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. ఇటువంటి ప్రాంతంలో వ్యవసాయం దండగా మారి మరణమృదంగం ప్రతిధ్వనిస్తోంది. అంతుబట్టని నేపథ్యం అరణ్యరోదనగా మారి దిక్కుల్ని పిక్కటిల్ల జేస్తోంది. కానీ పాలకుల విధానాల్లో మార్పు రావడం లేదు. రైతు ఆత్మహత్యకు పాల్పడితే ఘటనకు దారి తీసిన పైన గల కారణాలను ఆరా తీయడంతో సరిపెట్టడానికి పరిమితం కావడం విషాదకరం. బలవన్మరణాలకు కారణం వ్యవసాయ విధానాలు కారణమనే సంగతిని విస్మరించడమే. డబ్ల్యుటిఒలో దేశీయ రైతు ప్రయోజనాల్ని బలిపీఠంపైకి ఎక్కించినందు వల్లే మరణ మృందంగాలకు కారణమనే సంగతిని పక్కదారి పట్టిపోతున్నది. ఉద్దేశపూర్వక దుర్విధానాలకు స్వస్తి పలికితేనే రైతు రాజు అవుతాడనే సంగతి అందరికీ తెలిసీ, గప్‌చుప్‌గా వెళ్లిపోవడం విషాదకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతా సుఖీభవ పేరుతో ఇవ్వాల్సిన ఖర్చులు సైతం చెల్లించకుండా మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళనకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా తరహాలో రైతులకు ఆరురకాల సబ్సిడీలను ఇవ్వడం తరహాలో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడి ఘటన బాధాకరం. దళిత అధికారిపై ఎంపిపి గది తాళాలు ఇవ్వకపోవడంపై గదిలో బందించి కొట్టడం వంటి మూక స్వామ్య తరహా దాడులు క్షేమకరం కాదు. నిందితుడు న్యాయవాది కూడా కావడం దిగజారుతున్న ప్రమాణాలకు నిదర్శనమని చెప్పవచ్చు. చట్టాలు, న్యాయశాస్త్రాల్ని చదివిన విద్యావంతుడు ఇలా బరితెగించడం తగదు. ప్రభుత్వ విధుల్లో ఉన్న దళిత అధికారిపై పాశవి కంగా దాడి చేయడం క్షంతవ్యం కాదు. దీనిపై పోలీసులు చురుకుగా వ్యవ హరించి ఉండాలి. ఎంపిడిఒ జవహర్‌బాబు ఫోన్ చేసిన వెంటనే స్పందించి ఉంటే ఇంతటి అనర్థానికి అవకాశం ఉండేది కాదు. ప్రభుత్వం స్పందన చూసిన అనంతరం పోలీసులు సీరియస్‌గా స్పందించడం, నిందితుడిని అదుపులోకి తీసుకోవడం వరకు బాగానే ఉంది. నేటికీ దాడి ఘటనకు సంబంధించిన పలు వురు నిందితులు బయటే ఉండడం గమనార్హం. ఏదేమైనా భవిష్యత్‌లో ఇటు వంటి దాడి ఘటనలకు అవకాశం లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు, సిపిఎం నాయకులు

భూ ఆక్రమణ తగదు : సిపిఎం

ప్రజాశక్తి - మైలవరం (జమ్మలమడుగు రూరల్)

దళితుల ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాలను కూటమి నేతలు ఆక్రమణ చేయడం తగదని సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ సంయుక్తంగా తెలిపారు. శనివారం మైలవరం మండల పరిధిలోని దొమ్మరనంద్యాల గ్రామంలోని ఎస్‌సి కాలనీ వద్ద కూటమి నాయకులు జెసిబితో కంపచెట్లను తొలగిస్తుండటం దళితులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని దళితులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్నానది పక్కన దళితుల ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాలపై అగ్రకులాలకు చెందినవారు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే జెసిబితో కంప చెట్లు తొలగిస్తున్నారన్నారు. దళితుల అవసరాల నిమిత్తం ఖాళీ స్థలం అలానే ఉంచాలని, అందుకు అధికారులు చొరవ తీసుకుని కూటమి నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాగే కొనసాగితే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోం : వైసిపి

ప్రజాశక్తి -గోపవరం

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ రమాదేవి, వైసిపి వార్డు ఇన్‌ఛార్జి శీలి చెన్నయ్యకు జీవనాధారంగా ఉన్న బంకును తొలగించాలని మున్సిపల్ అధికారులు నోటీసు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 20 సంవత్సరాలుగా చెన్నంపల్లి సమీపంలోని రోడ్డుకు ఓవైపున చెన్నయ్య దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కేవలం వైసిపికి మద్దతుగా ఉన్నాడన్న కక్షతో అధికార పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి దుకాణాన్ని తొలగించాలని నోటీసు ఇప్పించడం దారుణమన్నారు. అధికార బలంతో వైసిపి నాయకులను, సానుభూతిపరులను వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని వారన్నారు. బద్వేలు మండలంలో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, అలాగే చెన్నయ్యకు సంబంధించిన దుకాణానికి పది మీటర్ల దూరంలోని పర్మినెంట్ అక్రమంగా నిర్మాణం ఉందని, వాటిని పట్టించుకోకుండా దుకాణాన్ని మాత్రమే తొలగించాలని పెట్టుబట్టబడం సరికాదన్నారు. అధికారం ఎప్పటికీ ఒకరికే పరిమితం కాదని, అధికారులు ఆ విషయాన్ని గుర్తుపెట్టుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , నియోజకవర్గ యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ సింగసాని గురు మోహన్, మాజీ సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్ , జడ్‌పిటిసి పోలిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, శ్రీరాములు, ఏరియా కన్వీనర్ చెన్న కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శీలి రమాదేవి, మోహన్ , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు పెంచింది వైసిపి ప్రభుత్వమే

ప్రజాశక్తి - కడప అర్బన్

మీడియాతో మాట్లాడుతున్న మన్నూర్ అక్బర్

వైసిపి ప్రభుత్వంలో 3రకాల విద్యుత్ ఛార్జీలు పెంచారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ పేర్కొన్నారు. శనివారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పరిపాలనలో రూ.35 వేల కోట్ల నుంచి రూ.38 వేల కోట్ల వరకు ప్రజలమీద బాదుడే బాదుడు భారం మోపింది నిజం కదా అని ప్రశ్నించారు. కాదంటే అసెంబ్లీలో చర్చ రండి అని డిమాండ్ చేశారు. లోకేష్ బాబు పాదయాత్రకు జీవ లతో మైకులు ఇవ్వకుండా అనేక రకాలుగా అడ్డంకులు కల్పించినా ప్రజల మీద ప్రేమతో నడిచి తెలుగు వారి మనసులను గెలుచుకున్నారన్నారు. వైసిపి వారికి ధర్నాలకు, నిరసనలకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వేచ్ఛ కల్పించారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం మీద అర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదని చెప్పారు.

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి-గోపవరం

బద్వేలు మండలం మడకలవారిపల్లి దళితవాడలో నేచురల్ ఎనర్జీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మైదుకూరు డివిజన్ డిఇఇ ఎం. కులాయప్ప హాజరై ప్రతి వినియోగదారుడు విద్యుత్తు వినియోగాన్ని తగ్గించుకుని సోలార్‌ను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రం ప్రభుత్వం అందిస్తున్న పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బద్వేలు విద్యుత్ శాఖ-2 ఎఇ శివ, నేచురల్ ఎనర్జీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎండిఆర్ కె. బాబురావు, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, విద్యుత్ శాఖ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

ప్రజాశక్తి - కడప అర్బన్ : ప్రజలను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి పిలుపునిచ్చారు. సిపి బ్రౌన్ గ్రంథాలయ సమావేశ మందిరంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ విద్యా కమిటీలను బలోపేతం చేయడం ద్వారా పాఠశాలలు బలోపేతం అవుతాయని ఆకాంక్షించారు. ప్రతి కమిటీ మెంబరు తమ బాధ్యతలను తెలుసుకుని పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. తమ పాఠశాలలో ఏవైతే వసతులు కొరతగా ఉన్నాయో, గుర్తించి పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించడానికి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా విద్యా కమిటీ సభ్యులతో తప్పక సమావేశం నిర్వహించి అభివృద్ధి నివేదికలు తయారు చేసుకోవాలన్నారు. ఆర్‌జెడి కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలలో మెరుగైన అభ్యసన ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. కమ్యూనిటీ మొబైలైజేషన్ అధికారులు కేశవరెడ్డి, దశరధిరామిరెడ్డి, ఆర్పీలు అపర్ణ, సురేష్ కుమార్,నాగేంద్ర, సుబ్రహ్మణ్యం పాఠశాల విద్యా కమిటీల బాధ్యతలను, పిల్లల మానసిక స్థితిగతులను గురించి అవగాహన కల్పించారు.

క్రైం కార్నర్

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - ముద్దనూరు

స్థానిక ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైలు పట్టాలపై శనివారం మూరబోయిన మనోజ్‌కుమార్ (22) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎర్రగుంట్ల రైల్వే ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. కొండాపురం నుండి ఎర్రగుంట్ల వైపు వెళ్లే జయంతి ఎక్స్ ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. మృతుడు విశాఖపట్నంలో ప్రయివేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఇంట్లో గొడవ పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు .పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

ఇంజక్షన్ వికటించి బాలింత మృతి

వైద్యుల నిర్లక్ష్యం వల్లే చనిపోయిందని కుటుంబ సభ్యుల ఆరోపణ - ఫిట్స్ రావడంతో మృతి చెందిందని సూపరింటెండెంట్ వెల్లడి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మృతిచెందిన బాలింత సుమతి

వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిన సంఘటన జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రిలో చోటుచేసుకుంది. వివరాలు.. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం మీర్జాపురానికి చెందిన సుమతి (25) కాన్పుకోసం శుక్రవారం జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రిలో చేరారు. ఆరోజు ఉదయం ఆపరేషన్ చేసి పాపను బయటకు తీశారు. తల్లిని ఆపరేషన్ థియేటర్ నుంచి బయటికి తీసుకువచ్చారు. సుమతి స్పృహలో నుంచే కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం నర్స్ ఇంజక్షన్ వేసిన పది నిమిషాలకు సుమతి నోటివెంట నురుగు రావడంతో సిబ్బంది వెంటనే పెద్ద డాక్టర్లకు సమాచారం ఇచ్చారు. అనంతరం పరిశీలించి 'ఫిట్స్ వచ్చాయి.. మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేస్తాం' అని చెప్పారు. కానీ వేటికి అంబులెన్స్‌లోకి ఎక్కించే సరికి ప్రాణం పోయిందని మృతురాలి బంధువులు ఆరోపించారు. ఇదిలా ఉంటే ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా ఆపరేషన్ తర్వాత బెడ్‌పైకి తీసుకురాగానే ఫిట్స్ వచ్చాయని అవి కంట్రోల్ కాక మరణించిందని తెలిపారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ చనిపోయిందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

రోధిస్తున్న మృతురాలి తల్లి

వైద్యుల అలసత్వం సర్వసాధారణమే..

జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం సర్వసాధారణమైంది, ఆదివారాలు వస్తే ఒకరు, లేదా అస్సలే వైద్యులు రారని, హెడ్ నర్సులు, నర్సులే డాక్టర్లతో ఫోన్ లో సంభాషించి వైద్యం ఇస్తారని ఆసుపత్రికి వచ్చే రోగులు చెబుతున్నారు. నెల కిందట వైద్యులతో స్థానిక ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి రివ్యూ నిర్వహించి ప్రతి డాక్టర్ సమయానికి వచ్చి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆ తర్వాత కొందరు ఖాతరు చేస్తున్నారని విమర్శలు వినవడుతున్నాయి. ఏదిఏమైనా సుమతి మృతి వైద్యుల నిర్లక్ష్యమా? లేక ఫిట్స్ రావడమేనా లేక ఇంజక్షన్ వికటించడమా అనేది ఉన్నత స్థాయి అధికారులు తేల్చాల్సి ఉంది.

సమయ పాలన పాటించని 'మున్సిపల్' పాలకవర్గం

- ఇష్టానుసారంగా కౌన్సిల్ సమావేశం
- కార్యాలయం వద్ద బైఠాయించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. వైసిపి పాలక వర్గం సమయ పాలన పాటించకపోవడంతో సమావేశం గందర గోళంగా మారింది. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అప్పటికీ పాలక వర్గం ఎవరూ రాకపోవంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశపు హాలు నుంచి బయటకు వచ్చి మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను అవమానించడానికే వైసిపి కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ సమయానికి రాలేదని వాపోయారు. సమావేశాన్ని వాయిదా వేసి ఇంకో రోజు నిర్వహించాలని పేర్కొన్నారు. తాను వచ్చి అరగంట తరువాల వైసిపి ప్రజాప్రతినిధులు రావటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వచ్చే సమావేశం కల్లా గాడిలో పెట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. వచ్చే సమావేశాన్ని సమయపాలన పాటించే విధంగా చేస్తామన్నారు. ఇష్టం వచ్చినట్లు పాలకవర్గం చేస్తే చూస్తూ ఉంటే ఊరుకు ఒడేది లేదని తెలిపారు. తాను హాజరవుతున్నానని తెలుసుకొని కౌన్సిలింగ్ సభ్యులంతా రాకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సమస్యలపై కౌన్సెలింగ్‌లో ప్రశ్నిస్తానని భావంతోనే ఈ విధంగా పాలకవర్గం చేస్తుందని ఆయన విమర్శించారు.

పురపాలక సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

పులివెందులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న నీటి, డ్రైయినేజీ, వీధిలైట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వీధిలైట్ల సమస్య పట్టణంలో ఎక్కువగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రింగ్ రోడ్డు చుట్టూ లైట్లు వెలగడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రింగ్ రోడ్డు నుండి బ్రాహ్మణ పల్లె ఊర్లో వరకు లైట్ పోళ్లు ఉన్నా కూడా విద్యుత్ దీపాలు లేవని పేర్కొన్నారు. పులివెందుల నుండి గ్రామంలోకి నడిచి వెళ్లేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని తొందరగా వీధి దీపాలు వేయించాలని కౌన్సిలర్ మహేశ్వర్‌రెడ్డి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పట్టణంలోని వీధి దీపాల సమస్య ఎక్కువగా ఉందని తొందరలోనే పరిష్కారం చేస్తామని చైర్మన్ వరప్రసాద్ వారికి తెలిపారు. అలాగే డ్రైయినేజీ సమస్యలు, నీటి సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్నపల్లి కిషోర్ , విజయ్ కుమార్ నాయుడు, తోటి కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడుతున్న రాంగోపాల్ రెడ్డి.

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

సమయానికే కౌన్సిల్‌ను ప్రారంభించాం

అజెండాలో చెప్పిన విధంగా 20 నిమిషాలకు కౌన్సిల్ ప్రారంభించామని పురపాలక చైర్మన్ వరప్రసాద్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. టిడిపి పట్టబదుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అందరి కంటే ముందే వచ్చి ఇంకా ఎవ్వరు రాలేదు అని చెప్పటం హాస్యాస్పదం అని అన్నారు . గత నెల ఎమ్మెల్సీ కొన్ని హామీలు ఇచ్చారని, కాంట్రాక్టు బిల్స్ గురించి, అలాగే కొన్ని అభివృద్ధి పనుల గురించి నిధులు తెస్తాం అని చెప్పారన్నారు. అయితే ఇప్పుడు గౌరవ సభ్యులు ఆ సమస్యలు మీద నిలదీస్తారని ఉద్దేశంతో కొత్త వంత పాడుతూ బాయ్ కాట్ చేస్తున్నారని తెలిపారు. .పబ్లిసిటీ స్టంట్ కోసమే బాయకాట్ చేశారు తప్ప ఇంకోటి కాదని పేర్కొన్నారు.

ముగిసిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్

చాపాడు : బాలికలు తయారు చేసిన నమూనాను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - చాపాడు

మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు కార్యక్రమం జిఎఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని 8 ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు హాజరయ్యారు. టీచర్ ప్రాజెక్టు, వ్యక్తి గత విద్యార్థి ప్రాజెక్టు, విద్యార్థి గ్రూప్ ప్రాజెక్ట్ విభాగాలకు పోటీ నిర్వహించారు. న్యాయ నిర్ణయతలుగా సిబిఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్లు భద్రారెడ్డి, రామిరెడ్డి వచ్చారు. విజేతలకు మెమోంటోలు బహుకరించారు. మెదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు జనవరి 2,3 తేదీలలో నిర్వహించే జిల్లా స్థాయి సైన్స్ ఫైర్‌లో పాల్గొంటారని ఎంఇఒ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దిన్, ఎంఇఒలు రవిశంకర్, వంశీకృష్ణ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ ఫేర్‌కు నరహరిపురం పాఠశాల విద్యార్థుల ఎంపిక...చాపాడులో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫైర్‌లో వ్యక్తిగత విభాగంలో నరహరిపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి టి.చరణ్ ప్రథమ స్థానంలో నిలిచాడు. గ్రూపు విభాగంలో పి.చాన్ బాష ద్వితీయ బహుమతి సాధించారు. ధాన్యాలను నిలువ చేసే స్మార్ట్ గోడోన్స్ అనే అంశం పై తయారు చేసిన వర్కింగ్ మోడల్‌ను జనవరి 3న జిల్లా స్థాయిలో జరిగేసైన్స్ ఫేర్‌లో ప్రదర్శించనున్నారు. విద్యార్థుల ఎంపికకు కృషి చేసిన సైన్స్ ఉపాధ్యాయులు కె సురేంద్రబాబు ,బి మురళీక్రిష్ణ, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎల్ నరసింహ శాస్త్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

ముద్దనూరు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మండల స్థాయిలో ప్రదర్శించిన ప్రదర్శనలను విద్యాశాఖాధికారులు శివ ప్రసాద్, నాగేశ్వర నాయక్ పరిశీలించారు. అనంతరం విజేతలను ఎంపిక చేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు వ్యక్తిగత విభాగంలో బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎం.జరీనా ఎంపికైంది. గ్రూపు విభాగంలో యామవరం ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు ఎం.విజయవాణి, ఎన్ కుమారి ఎంపియ్యారు.. ఉపాధ్యాయ విభాగంలో బయాలజీ ఉపాద్యాయులు డి.జయకార్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను, ఉపాధ్యాయులను మండల విద్యాశా ఖాదికారులు అభినందించారు. జిల్లా స్థాయిలో జనవరి 3న కడపలోని మున్సి పల్ స్కూల్‌లో ఎంపికలు నిర్వహిస్తారని ఎంఇఒలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజబాబు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాశినాయన : మండలం స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నరసాపురంలో శనివారం మండలం స్థాయిసైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రధానోపాధ్యాయులు, అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు నిర్మలా అధ్యక్షత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. మండలంలో టీచర్ ప్రాజెక్టు విభాగంలో 'జామెట్రిక్ పార్క్' ప్రదర్శనకు ఎపి మోడల్ పాఠశాల ఉపా ధ్యాయురాలు పెర్సీ ప్రీతిమా మొదటి బహు మతిని కైవసం చేసు కున్నారు. టీచర్ విద్యార్థుల విభాగంలో 'వాటర్ ఫీరిఫర్' పై ఇటుకలపాడు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ కుమార్, విద్యార్థి ప్రతాప్ మొదటి బహుమతులు గెలు చుకున్నారు. కార్యక్రమంలో నరసాపురం ఉపా ధ్యాయులు శివ ప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

SYED FATHIMA BE, W/O. SYED MASTHAN SAHIB, residing at # D.No.1/151-11, Sunnapuralapalli, Yerramukkapalli, Kadapa, YS.R. District, A.P., and her name has been changed to TIRUVAIPATI LALITHA DEVI, W/O. TIRUVAIPATI KRISHNA MURTHY (New Name) previously called SYED FATHIMA BE, W/O. SYED MASTHAN SAHIB (Old Name).

B. Vijaya Kumar
Advocate

CHANGE OF NAME

With reference to the above subject this is your kind information that.I am requesting you to the name change of the my father.Tha name of **BHUTURI PRABHAKAR** father of **BUTHURI RAJU**, correct name of my father is **BHUTURI THIMOTHI.**

Date of birth of my father is 01.01.1952 and my mother Name is **BHUTURI SARAMMA** and her date of birth is 01.01.1964.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PRODDATUR
Creditor I.P.No. 58/2023

1. Ponthati Sreenivasa Reddy
2. Yettella Srinivasa Reddy

...Petitioners/Creditors

Vs

1. Yanamala Sesha Reddy (debtor)
2. Nandyala Venkata Lakshumma (Purchaser)

...Respondents

SUMMONS

పై నంబరు దావాలోని పిటిషనర్స్ రెస్పాండెంట్స్ పైన Cr.I.P.No. ఫైల్ చేయడం జరిగినది. రాజశ్రీ కోర్టు వారు రెస్పాండెంట్ నెం.1కు ప్రజాశక్తి పేపర్ ద్వారా సమన్లు సర్వ్ చేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. అట్టి ఉత్తర్వుల మేరకు రెస్పాండెంట్ నెం.1,27.1.2025వ తేదీన రాజశ్రీ కోర్టు యందు అతను గాని వారి వకీలు ద్వారా గాని హాజరు కాగలరు. లేనంతట రెస్పాండెంట్ నెం.1ను కోర్టు వారు ఎక్స్‌పార్టీగా తీర్మానించెదరు. పైన తెలిపిన తేదీలో ఉదయం 10.30 గం॥లకు కోర్టు యందు హాజరు కాగలరు.

వాయిదా తేది: 27.1.2025.

//By Order of the Court//
ఎ.మస్తానయ్య, M.A., L.L.B.,
వాది తరపు అడ్వకేట్,
ప్రొద్దుటూరు. సెల్: 9866927119.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PRODDATUR
Creditor I.P.No. 58/2023

1. Ponthati Sreenivasa Reddy
2. Yettella Srinivasa Reddy

...Petitioners/Creditors

Vs

1. Yanamala Sesha Reddy (debtor)
2. Nandyala Venkata Lakshumma (Purchaser)

...Respondents

GENERAL PUBLICATION

పై నంబరు దావాలోని పిటిషనర్స్ రెస్పాండెంట్స్ పైన పిటిషనర్స్ డాక్యుమెంట్ రద్దు కోరుతూ (రెస్పాండెంట్స్ వారి దస్తావేజు) పిటిషనర్స్‌కు రావలసిన మొత్తమునకు రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలో రెస్పాండెంట్స్‌కు గాని ఇతరులకు గాని ఎలాంటి ఆక్షేపణలు ఉన్న వారు గాని, వారి వకీలు ద్వారా గాని 27.1.2025 తేదీన వాయిదా ఉంటూ ఉన్నది. కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రజాశక్తి జిల్లా ఎడిషన్‌లో జనరల్ పబ్లికేషన్ ప్రచురించమని పై నంబరు కేసులో ఉత్తర్వు ఇచ్చి ఉన్నారు. ఆ ఉత్తర్వుల మేరకు తెలియజేయడమైనది. పై నంబరు దావాలో ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ వకీలు ద్వారా గాని ఆక్షేపణలు ఉంటె తెలియబరుచుకోవచ్చును అని జనరల్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 27.1.2025.

//By Order of the Court//
ఎ.మస్తానయ్య, M.A., L.L.B.,
వాది తరపు అడ్వకేట్,
ప్రొద్దుటూరు. సెల్: 9866927119.

సమావేశంలో మాట్లాడుతున్న శివ నారాయణ

హామీలను వెంటనే అమలు చేయాలి

- ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివ నారాయణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివనారాయణ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారి తెలిపారు. సమావేశంలో కొన్ని తీర్మానాలు కూడా చేశారని పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత చేనేత ప్రధానమైన వృత్తి అని చెబుతున్న పాలకులు బడ్జెట్లో నిధులు లేకుండా చేయడం అన్యాయమని అన్నారు. తక్షణం చేనేత కార్మికుల సమస్యలపై రూ. 2 వేల కోట్లుమంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నిటిని రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం రోజున 200 యూనిట్లు ఉచిత కరెంటు చేస్తానని, జిఎస్‌టి రద్దు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రకటించి ఇప్పటికీ అమలు జరపకుండా చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. పై సమస్యల పరిష్కారానికై జనవరి 24న ఏడి కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలలో చేనేత కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చంటి, నారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

మండలంలోని ప్రతి గ్రామంలో కనీస వసతుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపిడిఒ వెంకటరమణయ్య, తహశీలాదర్ శోభన్ బాబు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఉప మండల అధ్యక్షులు వెంకట మోహన్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, నీటి సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఏడు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల కొరత ఉందని, మిగతా వారికి ఇన్‌ఛార్జుల బాధ్యతలు ఇవ్వడం వలన ఆన్‌లైన్ పని ఒత్తిడి వారికి ఎక్కువగా ఉందని వివరించారు. ఇఒపిఆర్‌డి రంతులయ్యా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సభకు హాజరై ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తేవాలన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు చాలామంది గైర్హాజరవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వీధిలైట్ల సమస్య గ్రామాలలో ఎక్కువగా ఉందని లైన్‌మెన్లు తమకే పలకడం లేదని, ఇంక ప్రజలకు ఏమీ పలుకుతారు అని విద్యుత్ ఎఇ ప్రియదర్శన్ రెడ్డి దృష్టికి తెచ్చారు. చిలంకూరులో ఎస్‌సి కాలనీ వద్ద విద్యుత్ తీగలపై చెట్లు పెరిగాయని వాటిని తొలగించాలని ఎఇకి వివరించారు. విద్యుత్ ఎఇమాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసు కునేందుకు ప్రభుత్వం ఒక కేవీ కి రూ.30 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు మూడు కెవి వరకు సబ్సిడీతో ఏర్పాటు చేసుకోవచ్చు అని వివరించారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. హౌసింగ్ ఎఇ రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ గృహాల కోసం అర్హులైన లబ్ధిదారులు సచి వాలయంలో దర ఖాస్తు చేసుకోవచ్చని తెలి పారు. ఒక్కో గృహానికి 2.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎఇ, పిఆర్ ఎఇ, ఆర్డబ్ల్యూ ఎస్ఎఇ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఎపిఒ, స ర్పంచులు, పాల్గొన్నారు.

డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారు : వైసిపి

ప్రజాశక్తి - కడప

విద్యుత్ ఛార్జీలపై తాము చేసే పోరుబాటను పక్కదారి పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ పవన్ కల్యాణ్ మొదలుపెట్టారని, ఇదంతా చంద్రబాబు డైరెక్షన్లోనే జరుగుతుందని వైసిపి జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎవరిని పరామర్శించిన ఆహ్వానించదగిందే అని చెప్పారు. ఎంపిడిఒకు ఏమి కాకపోయినా ఆయన్ను రిమ్స్‌కు తెచ్చి హడావిడి చేశారన్నారు. ఎంపిడిఒ జవహర్ బాబును పవన్ కల్యాణ్ పరామర్శించడానికి ఆగమేఘాలపై వచ్చారు అన్నారు. ఇవన్నీ కక్షపూరిత రాజకీయాలే అని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు రోజుల్లో చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈగల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టును కడపలోనే ఉంచాలి

ప్రజాశక్తి - కడప

జీవో నెంబర్ 145ను తక్షణం ఉపసంహరించుకోవాలని, ఈగల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టును కడప నుండి తిరుపతికి తరలించ కూడదని కోరుతూ శనివారం కడపకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొగ్గుల గురప్ప నాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి నంద్యాల చిన్నయ్య, అసోసియేషన్ సభ్యులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కోర్టు, ఎసిబి, రెడ్ శాండల్, ఎండిపిఎస్ కోర్టు ఇలా ప్రతి కోర్టు తిరుపతికి వెళ్ళిపోతే తమకు ఇబ్బంది కలుగుతుందని ఉపముఖ్యమంత్రికి వివరించారు. ఈ విషయాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కు వివరించారు. స్పందించిన ఉపముఖ్యమంత్రి డి సెంట్రలైజ్ చేసేందుకు తగిన నోట్ తయారుచేసి పంపిస్తే పరిశీలిస్తామని చెప్పారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచి ఆఫీసు: మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.18/360, మొదటి అంతస్థు, డిసి రోడ్డు, HDFC బ్యాంక్ పైన, వైయస్ఆర్ కడప-516001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 08562-244779, 645589

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించునది), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి చిరునామా: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించటమైనది.

స్థిరాస్తి వివరములు

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00710567/874094, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ పత్తూర్ చిన ఓబులు, తండ్రి: ఓబయ్య, సర్వే నెం.50/1ఎ2, సమీప డోర్ నెం.5/106, ఒసి కాలని, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203 & శ్రీమతి పత్తూర్ వసంత, భర్త: చిన ఓబులు, సర్వే నెం.50/1ఎ2, సమీప డోర్ నెం.5/106, ఒసి కాలని, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-51620, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ మద్యాల రవిబాబు, తండ్రి: మద్యాల రాజన్ & డి.నెం.1/220, బిసి కాలని, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 9-11-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,11,449/- (ఒక లక్ష పదకొండువేల నాలుగువందల నలభైతొమ్మిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**24-12-2024, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట్, త్రిపురవరం, బిసి కాలని, సమీప డోర్ నెం.5/106, సర్వే నెం.50/1ఎ2 లోని 79 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: రాస్తా, దక్షిణం: పుల్లయ్య గారి ఇల్లు, తూర్పు: సుబ్బయ్య గారి ఇల్లు, పడమర: రామకృష్ణ గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00816171/989589, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ మోపూరి ఓబులు, తండ్రి: రాజన్న, సర్వే నెం.3/2, డోర్ నెం.1/155, రావులపల్లె గ్రామం, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203 & శ్రీమతి మోపూరి ఆనందమ్మ, భర్త: ఓబులు, సర్వే నెం.3/2, డోర్ నెం.1/155, రావుపల్లె గ్రామం, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ యల్లటూరు సునీల్ కుమార్, తండ్రి: చిన్న నాగయ్య & డి.నెం.1/42, రావులపల్లె గ్రామం, రావులపల్లె, ఖాజీపేట్, కడప,, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 9-11-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,30,652/- (ఒక లక్ష ముప్పైవేల ఆరువందల యాభైరెండు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**24-12-2024, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట్, రావులపల్లె, డోర్ నెం.1/155, సర్వే నెం.3/2 లోని 63 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: యోహాను స్థలం, దక్షిణం: కిషోరు గారి ఇల్లు, తూర్పు: రాస్తా, పడమర: ఓబులు గారి ఇల్లు.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESKAD00777169/929628, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు మరియు చిరునామా:- శ్రీ ఇండ్ల బెంజిమెన్, తండ్రి: ఇండ్ల అజరయ్య, సర్వే నెం.3/2, డోర్ నెం.2-72, రావులపల్లె, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203 & శ్రీమతి ఇండ్ల మరియమ్మ, భర్త: బెంజిమెన్ & సర్వే నెం.3/2, డోర్ నెం.2-72, రావులపల్లె, ఖాజీపేట్, కడప,, ఎ.పి-516203. **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ మీసాల రెడ్డయ్య, తండ్రి: బాలస్వామి & డి.నెం.1-51, పుల్లూర్, ఖాజీపేట్, కడప, ఎ.పి-516203. **డిమాండ్ నోటీసు తేది:** 9-11-2022, **డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం:** రూ.1,56,605/- (ఒక లక్ష యాభైఆరువేల ఆరువందల ఐదు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**24-12-2024, **స్థిరాస్తి వివరములు:** ఎపి, కడప, ఖాజీపేట్, రావులపల్లె, డోర్ నెం.2-72, సర్వే నెం.3/2 లోని 74 చ॥అడుగుల ఆస్థికి హద్దులు: ఉత్తరం: బి. స్వామిదాసు గారి ఇల్లు, దక్షిణం: యస్. మనోహర్ స్థలం, తూర్పు: రాస్తా, పడమర: రాస్తా.

స్థలం: కడప
తేది: 24-12-2024

సం/- అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్